స్కెచ్

# "రేషన్ కార్డు"

—బి. విద్యాసాగర్

చిదంబరం రేషన్ కార్డు, సంచీ పుచ్చుకుని, రేషన్ షాపుకు వెళ్ళి, బియ్యం, పంచదార తీసుకున్నాడు మర్నాడు కొడుకుని మరొక కార్డు యిచ్చి, అదే షాపునుంచి బియ్యం, పంచదార తెప్పించాడు. అతని దగ్గర రెండు కార్డులు యెలా వున్నాయని మీరు ఆశ్చర్యపోవచ్చును. పక్క భాగంలో వున్న వాళ్ళు, ఈవూరినుంచి బదిలీఅయిపోతూ కార్డు యిచ్చిపోయారు. ఆ కార్డుతో వాలుగేళ్ళనుంచి సరుకులు తెచ్చుకుంటున్నాడు. ఎవరూ తనిఖీ చేయడంలేదు కనుక చిదంబర రహస్యం బయటపడలేదు.

"ఏమండి! ఈనెలలో మీఅన్నా, తమ్ముళ్ళు, చెల్లెళ్లు అంతా వస్తామని వుత్తరం వ్రాశారుకదా! రేషన్‌షాప్‌వాళ్ళు యిచ్చే బియ్యం చాలవు. ఎలా! మిగతాషాపుల్లో పట్టుకువస్తారా!" అంది భార్య.

"మిగతా షాపుల్లో అయితే, యెక్కువ ధర పెట్టి తీసుకురావాలి. డబ్బు దండుగ!"

"అందుకని వచ్చిన వాళ్ళకు భోజనం పెట్టకుండా పస్తులుంచుదామా!" అంది కామాక్షినవ్వుతూ

"పస్తులుంచడమెందుకు! ఎవరి దగ్గర అయినా ఒక కార్డు తీసుకుని బియ్యం, పంచదార పట్టుకువస్తాను నువ్వేమి దిగులు పడమాకు!"

"ఎవరిస్తారండీ! ఎవరి సంసారాలు వాళ్ళకువున్నాయి నామాట విని, కాస్త ధర యెక్కువ అయితే అయింది మిగతా షాపులలోతీసుకు రండి"

"చెపుతానువుండు" అని చిదంబరం ఆలోచించి "ఒక రేషన్‌కార్డు సృష్టిస్తాను. ఈవూళ్ళో చాలా మంది ఆపని చేస్తున్నారు." అన్నాడు హుషారుగా.

"ఎలా సృష్టిస్తారు?" అంది అర్థంకాక

"చాలా తేలిక! ఏదో ఒక ఇంటి నెంబరు వేయడం, యింట్లో నలుగురు అయిదుగురు వుంటున్నట్లు పేర్లు వ్రాయడం, ఒకపిచ్చి సంతకం పెట్టి, దరఖాస్తు పంపించడం. దానితో ఒకకార్డు సృష్టించవచ్చు."

"మీరు చెప్పేది బాగానేవుంది. తనిఖీచేస్తే గుట్టుబయటపడిపోదు!"

"ఎవరూ తనిఖీచేయరు, వాళ్ళకు అంత తీరికలేదు. నువ్వు చెబితే ఆశ్చర్యపోతావు. ఖాళీగా వున్న యిళ్ళ నెంబర్లుయిచ్చి కార్డు సృష్టిస్తున్నారు. కొంతమంది ఎలక్ట్రిక్ స్తంభాల నెంబర్లు, టెలిఫోన్ స్తంభాల నెంబర్లు, పాకీదొడ్లకు వున్న నెంబర్లు దరఖాస్తులో వ్రాసి కార్డు తెచ్చుకుంటున్నారు. ఇక పేర్లు అంటావు యేదోనాలుగైదు పేర్లు వ్రాస్తే సరిపోతుంది. ఆపేరుగల మనుషులు వుండనక్కరలేదు" అన్నాడు చిదంబరం.

"మీరు భలే తెలివిగలవారు! ప్రభుత్వాన్ని యెలా మోసం చేయాలో మీకు బాగా తెలుసు" అంది కామాక్షి నవ్వుతూ.

"ఆమాత్రం తెలివితేటలు లేకపోతే, ఈరోజుల్లో జీవించడం కష్టం!" అన్నాడు చిదంబరం.

చిదంబరం. అనుకున్న ప్రకారం ఒక ఖాళీగావున్న యింటి నెంబరు చూసి, నోట్ చేసుకుని, ఆరు పేర్లు సృష్టించి. ఒక పిచ్చి సంతకంపెట్టి ఒక స్నేహితుడిని పంపించి కార్డు సృష్టించాడు క్రొత్తగా వచ్చిన ఈ కార్డుతోసహా, మూడుకార్డులతోను నిరాటంకంగా. రేషన్‌షాప్ నుంచి బియ్యం, పంచదార చౌకగా తెచ్చుకుంటున్నాడు. తన తెలివితేటలకు. మురిసిపోతూ తన స్నేహితులకుకూడా సలహా యిచ్చాడు.

చిదంబరం స్నేహితులుకూడా, అవుసరం వున్నవాళ్ళు, అతని సలహాప్రకారం దొంగరేషన్ కార్డులు సృష్టించి, బియ్యం, పంచదార రేషన్ షాపులలో తెచ్చుకుంటున్నారు.

[తరువాయి 16వ పుటలో]

# దేశమంటే

నాగినేని భాస్కరరావు

దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే పదవులోయ్
నీతిమాటలు కట్టిపెట్టోయ్
గట్టిగా నీపదవి నిలబెట్టవోయ్.

దేశమును ప్రేమించుమన్నా
లంచమన్నది పెంచుమన్నా
ప్రజలసౌఖ్యం కొంతనూనుకు
కృంగిపోయే నీ ఖజానాకు
తోడుపడవోయ్.

ఈ సురోమని ప్రజలుంటే
దేశమేగతి బాగుపడునోయ్
సొమ్ములుంటే షోకుకలదోయ్
షోకు కలవాడే మనిషోయ్.

పదవిలేనిదే పరువులేదోయ్
పదవికోసం ఎన్నిపనులో
చేయాలోయ్
ప్రజలకోసమని నోపలికమ్మని
పలుకాలోయ్
'ఓటు' కోసం నోటిమాటలు
చెప్పాలోయ్

ప్రతిపక్షమ్ముల గమనించవలెనోయ్
వారి తిట్టుల చెత్తబుట్టలవేయవలెనోయ్
వారిని విభజింప ప్రయత్నించ
వలెనోయ్
దానికోసం నక్కజిత్తులుపన్నవలెనోయ్

ఎదుటివారిని స్వార్థమ్మున
డించాలోయ్
స్వార్థపరుడు నీ అధికారాని
దాసోహమోయ్
దాసలందరకు కాసు లివ్వా
లోయ్, ఎప్పటి
కప్పుడు దాసుకాసుల భేరిజు
వేయాలోయ్.
చుట్టపక్కముల చేరదీయాలోయ్
చెంతచేరినవారి జట్టుపట్టాలోయ్
ఎదురు తిరిగిన వారికి గోతులు
త్రవ్వాలోయ్
ప్రజానాయకుల (నిజమైన) కుకాకం
పట్టాలోయ్

పదవులిస్తానని ప్రకటించాలోయ్
ఎన్నడేనియు ఇవ్వక వాయిదా
వెయ్యాలోయ్
పడతి జనములు చేతిలో వుంచా
లోయ్
పదవికోసం ఏమైనా మరి
చేయగాల్.

# "బహాపరాక్"

— మెహెరానంద శివానంద

మానవత్వపు పరదాలచాటునుంచి
తిలకిస్తున్నావా ఈ లోకాన్ని?
పరదాలచాటునుంచి వెలిోవచ్చి
తిలకించు ఈ లోకాన్ని
ఒక చిన్న ఎడ్వైజు బ్రదరా!
సోదరా

ఇది రాకెట్టు యుగం
మరి పాకెట్టు నింపుకు రాకపోతే
నిన్ను క్రిమికీటకంకన్నా హీనంగా,
ఏహ్యంగా
చూస్తుంది నాగరిక ప్రపంచం
నాగరికత అంటే ఏమిటంటావా?
బెల్బాటమ్ సూటులో, సాయింటెడుషూలో
హిప్పీక్రాపులో, నల్లకళ్ళజోడుతో
ఉంటుంది నవనాగరికత
అటువంటి నవతరం
మరి ఇట్టి వాళ్ళతో మెలగాలంటే
సిగ్గుబిడియం, మానవత్వం తాలూకు
వస్తువులుంటే, అన్నింటికీ
తిలోదకాల్వదలిరా! బ్రదరా!
ఇక చూసుకో
రంగురంగుల వేషభేషజాలతో
విశ్వరంగంమీద నటిస్తున్న వారిని
చాలా పాత్రలు ఒక్కొక్క వైపువిలన్లు
పాపం సక్రుత్తుగా ఉంటాడో హీరో
అప్పుడు నాటకం ట్రాజెడీఅయి
రక్తికట్టుతుంది
ఇక తెల్సుకో
నువ్వొ ఒక విలన్‌గా
నవ నాగరికుడుగా
మనుగడ సాగిస్తానంటావా?
లేక వద్దు బాబూ
ట్రాజడీ అయినాసరే
హీరోగానే ఉండి
జన్మసార్థకం చేసుకుంటానంటావా?
తెల్సుకో జల్దిగా బ్రదరా! సోదరా!

---

[8వ పుట నుండి]

కాలం యెన్నడూ ఒకలాగ వుండదు. ప్రభుత్వానికి, దొంగ రేషన్‌కార్డులతో కొందరు రేషన్లు తీసుకు వెళ్తున్నారని ఫిర్యాదులు వచ్చినాయి దానితో కుంభకర్ణుడు అనుకున్న ప్రభుత్వం నిద్రలేచింది. నగరంలో ప్రతి వీధిలో వున్న యిళ్ళలో అసలు మనుష్యులు వున్నారా, లేదా, అని రేషన్‌కార్డులలో సరుకులు తీసుకువెళ్ళి అన్ని యిళ్ళు తనిఖీచేశారు. దానితో చిదంబర రహస్యం బయటపడింది, కొన్ని ఖాళీగావున్న యిళ్ళపేర కార్డులు వున్నాయి. కొందరు యిళ్ళు ఖాళీచేసి, మరోకవూరు వెళ్ళినా, కార్డులు యింకా వుపయోగంలో వున్నాయి. కొన్ని ఎలక్ట్రిక్ స్తంభాలు, టెలిఫోన్ స్తంభాల నెంబర్లు, పాకీదొడ్ల, బాత్‌రూమ్ నెంబర్లతో కార్డులు వున్నాయి. ★